నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

మంగళవారం 5 డిసెంబర్ 2023 | TUESDAY, DECEMBER 5, 2023 | JAGTIAL | పేజీలు : 8 PAGES










## అధినేత కేసీఆర్‌ను కలిసిన
# బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్, జగిత్యాల, హుజూరాబాద్, కోరుట్ల నుంచి విజయం సాధించిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, డాక్టర్ మాకునూరి సంజయ్‌కుమార్, పాడి కౌశిక్‌రెడ్డి, డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సోమవారం పార్టీ అధినేత కేసీఆర్‌ను కలిశారు. ఈ మేరకు ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు.



# డిపాజిట్ గల్లంతాయెనా..!?

## ఉమ్మడి జిల్లాలో 204 మందికి డిపాజిట్లు రాలే..



| నియోజకవర్గం | అభ్యర్థుల సంఖ్య | డిపాజిట్ గల్లంతైన వారి సంఖ్య |
|---|---|---|
| కరీంనగర్ | 27 | 24 |
| చొప్పదండి | 14 | 12 |
| మానకొండూర్ | 10 | 08 |
| హుజూరాబాద్ | 22 | 19 |
| జగిత్యాల | 15 | 12 |
| ధర్మపురి | 15 | 13 |
| కోరుట్ల | 15 | 12 |
| పెద్దపల్లి | 17 | 15 |
| రామగుండం | 23 | 21 |
| మంథని | 21 | 19 |
| సిరిసిల్ల | 21 | 19 |
| వేములవాడ | 16 | 13 |
| హుస్నాబాద్ | 19 | 17 |
| మొత్తం | 235 | 204 |

- 13 నియోజకవర్గాల్లో 235 మంది పోటీ
- ధరావతు దక్కింది కేవలం 31 మందికే
- ఎనిమిది చోట్ల డిపాజిట్ కోల్పోయిన బీజేపీ
- బరిలో నిలిచిన అన్ని స్థానాల్లో నామినేషన్ ఫీ కోల్పోయిన బీఎస్పీ

..మధ్యపేజీలో

అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన ఎంతో మంది ఆశలు అడియాసలయ్యాయి.. కనీసం డిపాజిట్లు కూడా రాలేదు. తాజా, ఫలితాలను చూస్తే.. 13 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 235 మంది పోటీ చేసినా.. కేవలం 31 మందే ధరావతు దక్కించుకున్నారు. మిగిలిన 204 మంది డిపాజిట్లు దక్కించుకోలేకపోయారు. బీజేపీ ఎనిమిది చోట్ల.. ఏఐబీఎఫ్, బీఎస్పీ అన్ని చోట్లా నామినేషన్ ఫీ (డిపాజిట్) కోల్పోయింది. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ అన్ని స్థానాల్లోనూ ధరావతు దక్కించుకోగా.. ఈసారి ఓటర్లు ప్రధాన పార్టీలవైపే మొగ్గు చూపినట్లు తెలుస్తున్నది.

**- కరీంనగర్, డిసెంబర్ 4 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

## ప్రాణమున్నంత వరకూ
# బీఆర్‌ఎస్‌తోనే..



- కేసీఆర్ వెంటే ఉంటా
- చిల్లరగా వీడియోలు, ఆడియోలు మార్ఫింగ్ చేస్తే సహించేది లేదు
- నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి .. 2లో

# అభివృద్ధికోసం శ్రమిస్తా..

- రాజకీయాలకు అతీతంగా పనిచేస్తా..
- ప్రతిపక్షంలో ఉండి ప్రభుత్వ హామీలపై పోరాడుతా
- పార్టీ మారే ప్రసక్తే ఉండదు
- జీవితాంతం బీఆర్‌ఎస్‌తోనే..

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల .. 2లో



# అభివృద్ధికే పట్టం

..మధ్యపేజీలో

- ఐదోసారీ రామన్న వైపే సిరిసిల్ల ప్రజానీకం
- కండ్లముందున్న ప్రగతిని చూసి ఆశీర్వాదం
- ఆది నుంచీ అండగా నిలుస్తున్న కార్మిక క్షేత్రం

సిరిసిల్ల అంటే మెట్ట ప్రాంతం.. పడావు పడ్డ భూములు.. ఇంకిపోయే బోర్లు.. సాగునీటి కోసం తండ్లాడిన రైతాంగం.. మరోవైపు వస్త్ర పరిశ్రమ సంక్షోభంతో సిరిసిల్ల నేతన్న ఉరితాడును పేనింది. ఇది సమైక్య పాలకులు మిగిల్చిన విషాదం.. కానీ స్వరాష్ట్రంలో పరిస్థితి మారింది. అన్నదాత, నేతన్న ఆక్రందనలు చూసిన గత బీఆర్‌ఎస్ సర్కారు ఈ ప్రాంతం ప్రగతికి నడుంబిగించింది. ఎమ్మెల్యేగా, మంత్రిగా కేటీఆర్ చేసిన అభివృద్ధితో సిరిసిల్ల రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచింది. అందుకే ఇటీవల జరిగిన ఎన్నికల్లోనూ కండ్ల ముందున్న ప్రగతికే పట్టం కట్టారు. సమైక్య పాలనలో కన్నీళ్లు, విషాదాన్ని తుడిచివేస్తూ, ఉరిసిల్ల నుంచి 'సిరిశాలగా' మార్చిన మహా నాయకుడు కేటీఆర్‌కే మరోసారి అండగా ఉండి, అభిమానాన్ని చాటుకున్నారు.

*- రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 4 (నమస్తే తెలంగాణ)*



# 27న సింగరేణి ఎన్నికలు

- తాజాగా తేదీ ఖరారు
- ఇప్పటికే గుర్తుల కేటాయింపు
- ఏర్పాట్లలో యాజమాన్యం
- కార్మిక సంఘాలకు ఓటరు లిస్టు అందజేసిన ఎన్నికల అధికారి
- పదకొండు ఏరియాల్లో 39,748 మందికి ఓటు హక్కు



..మధ్యపేజీలో

సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల తేదీ ఖరారైంది. అసెంబ్లీ ఎన్నికలు రావడంతో నిలిచిపోయిన ఈ ప్రక్రియ మళ్లీ మొదలైంది. ఇప్పటికే బరిలో నిలిచిన 13 సంఘాలకు గుర్తులు కేటాయించగా, సోమవారం జరిగిన సమావేశంలో ఈ నెల 27న ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఎన్నికల ప్రత్యేకాధికారి, డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ శ్రీనివాస్ కార్మికుల ఓటరు లిస్టును అందించగా, యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది. నేటి నుంచి కార్మిక సంఘాల నాయకులు రంగంలోకి దిగనుండగా, కోల్‌బెల్ట్‌లో ప్రచారం హోరెత్తనున్నది.

**- గోదావరిఖని, డిసెంబర్ 4**